కొనుగోలు కేంద్రంలోనే సన్న వడ్లు

పక్షం రోజులుగా ఐకేపీ సెంటర్‌లో రైతుల పడిగాపులు

ఐకేపీ సెంటర్ వద్ద మాట్లాడుతున్న రైతులు

మల్హర్, డిసెంబర్ 5 : పక్షం రోజులుగా కొనుగోలు కేంద్రంలోనే సన్న వడ్లు.. ఇగ కొంటం.. అగ కొంటం.. అంటూ నిర్వాహకుల దాటవేత.. మండల వ్యవసాయ అధికారి వచ్చింది లేదు.. చూసిందీ లేదు.. తీరా చూస్తే.. బుధవారం మండలంలో కురిసిన అకాల వర్షానికి వడ్లు తడిసి ముద్దయ్యాయి.. ఈ నిరక్ష్యానికి బాధ్యులెవరంటూ కొయ్యూరు ధాన్యం కొనుగోలు కేంద్రంలో గురువారం రైతులు ఆందోళన వ్యక్తం చేశారు. అయ్యా.. రేవంత్‌రెడ్డి మీరేమో సన్న వడ్లను కొంటున్నం.. వెంటనే రైతులకు బోనస్ బ్యాంకుల్లో వేస్తున్న అని చెప్తున్నరు. ఇక్కడేమో గత నెల 15న తీసుకవచ్చిన సన్న వడ్లు ఇప్పటికీ కల్లంలోనే మగ్గుతున్నాయని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. తేమ శాతం 17 ఉన్నప్పటికీ నిర్వాహకులు నిర్లక్ష్యం చేస్తున్నారని, మండల వ్యవసాయ అధికారి ఆఫీసులో నుంచి కాలు బయట పెట్టడం లేదని, దీంతో నిర్వాహకులు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. ఐకేపీ సెంటర్ నిర్వాహకులు, అధికారుల నిర్లక్ష్యంపై కలెక్టర్ చర్యలు తీసుకొని వెంటనే కాంటాలు వేయించాలని రైతులు డిమాండ్ చేస్తున్నారు.

మార్చిలో వెయ్యి కొత్త బస్సులు : ఎమ్మెల్యే

మాట్లాడుతున్న ఎమ్మెల్యే జీఎస్ఆర్

కృష్ణకాలనీ/భూపాలపల్లి రూరల్, డిసెంబర్ 5 : ప్రజల ప్రయాణం సులభం కావడానికి మార్చి లో వెయ్యి కొత్త బస్సులు తీసుకొస్తున్నట్లు ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు అన్నారు. గురువారం సాయం త్రం భూపాలపల్లి ఆర్టీసీ డిపోలో డీఎం హిందు ఆధ్వర్యంలో ప్రజాపాలన విజయోత్సవాలు నిర్వహించగా ఎమ్మెల్యే హాజరై మాట్లాడారు. ఆర్టీసీ బస్సుల్లో గతంలో కంటే ప్రయాణికులు ఎక్కువగా పెరిగారని తెలిపారు. భూపాలపల్లి డిపోకు కొత్త బస్సులు తీసుకొచ్చి బెంగళూరు, హైదరాబాద్, తిరుపతి వంటి దూర ప్రాంతాలకు సర్వీసులు నడిపిస్తామన్నారు. కౌన్సిలర్లు శ్రీనివాస్, అనిల్, కాంగ్రెస్ నాయకులు రాజేందర్, శ్రీనివాస్, మాలతి పాల్గొన్నారు. అలాగే గురువారం రాత్రి జిల్లా కేంద్రంలోని బీసీ హాస్టల్‌ను ఎమ్మెల్యే ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈడ బ్లూబుడీస్ ఏఈ జీవన్‌కు ఎమ్మెల్యే ఫోన్ చేసి శుక్రవారం ఉదయమే హాస్టల్‌ను విజిట్ చేసి సదుపాయాల ప్రతిపాదనలు సిద్ధం చేసి ఇవ్వాలని ఆదేశించారు.

సదుపాయాలకు ప్రతిపాదనలు ఇవ్వాలి : కలెక్టర్

భూపాలపల్లి రూరల్, డిసెంబర్ 5 : ప్రభుత్వ దవాఖానల్లో మౌలిక సదుపాయాలు కల్పనకు ప్రతిపాదనలు అందజేయాలని కలెక్టర్ రాహుల్‌శర్మ వైద్య శాఖ అధికారులను ఆదేశించారు. గురువారం ఐడీవోసీ కార్యాలయంలో కలెక్టర్ సమీక్ష నిర్వహించి మాట్లాడారు. దవాఖానల్లో ఖాళీ పోస్టులపై వివరాలు అందజేయాలని సూచించారు. 63 ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు పురోగతిలో ఉన్నాయని, పనులు వేగవంతం చేయాలని ఆదేశించారు. జాప్యం చేసే కాంట్రాక్టర్‌కు నోటీసులు ఇవ్వాలన్నారు. పది ప్రాంతాల్లో పీహెచ్‌సీల నిర్మాణానికి స్థల సమస్య ఉందని, కాటారం సబ్ కలెక్టర్, భూపాలపల్లి ఆర్డీవోకు నివేదికలు ఇవ్వాలని డీఎంహెచ్‌వో మధుసూదన్‌కు సూచించారు. చిట్యాల, మహదేవపూర్ కమ్యూనిటీ ఆసుపత్రుల్లో బయోమెడికల్ వ్యర్థాలు వేసేందుకు షెడ్ నిర్మాణం చేపట్టాలని కలెక్టర్ అన్నారు. సమీక్షలో ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రి పర్యవేక్షకుడు డాక్టర్ నవీన్, వైద్య కళాశాల ప్రిన్సిపాల్ రాజేంద్ర ప్రసాద్, ఆసుపత్రుల సమన్వయ అధికారి డాక్టర్ శ్రీకాంత్ పాల్గొన్నారు.

జాతీయ స్థాయి పోటీలకు కాటారం విద్యార్థులు

ఎంపికైన విద్యార్థులను అభినందిస్తున్న ప్రిన్సిపాల్

కాటారం, డిసెంబర్ 5 : జాతీయ స్థాయి హ్యాండ్ బాల్ పోటీలకు కాటారం హ్యాండ్‌బాల్ అకాడమీ గురుకులం క్రీడాకారులు ఎంపికైనట్లు భూపాలపల్లి ఎస్‌జీఎఫ్ఐ కార్యదర్శి ఎస్ రమేశ్ తెలిపారు. హైదరాబాద్‌లో జరిగిన రాష్ట్ర స్థాయి అండర్-19 హ్యాండ్ బాల్ పోటీల్లో వరంగల్ జట్టు తరపున క్రీడాకారులు చందర్, బీ నరేశ్ అత్యంత ప్రతిభ కనబర్చి గోల్డ్‌మెడల్ సాధించి జాతీయ స్థాయి పోటీలకు ఎంపికైనట్లు చెప్పారు. ఈనెల 11 నుంచి 17 వరకు పంజాబ్‌లో జరుగబోయే పోటీల్లో పాల్గొననున్నట్లు తెలిపారు. కళాశాల ప్రిన్సిపాల్ బీ లాలు, వైస్ ప్రిన్సిపాల్ హెచ్ రాజేందర్, జూనియర్ వైస్ ప్రిన్సిపాల్ మాధవి, పీడీ మహేందర్, పీఈటీ శ్రీనివాస్, కోచ్ మూల వెంకటేశ్, ఉపాధ్యాయులు గురువారం విద్యార్థులను అభినందించారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

CHANGE OF NAME

I,**MOHD SHAIK SHAKEEL** (Old Name) H.No.: 1-7-377, REVENUE COLONY, HANAMKONDA, TG, have changed my name as **SHAIK SHAKEEL** (NEW NAME) and hence forth I will be called as **SHAIK SHAKEEL** for all the future purposes.

WANTED

jobs Apply Now!

★Urgently Required Junior lecturers for Biology and Physics for Shaheen Junior college at Mulugu X Road, Hanumakonda. Contact Ph: 8374999474, 8374999475

NTW-326564

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా వివారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లైయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

For Classified Ads
Please Contact...
9182777552 HANAMKONDA
9182777563
9182777961 WARANAGAL
9182777556 JAYASHANKAR BHUPALPALLY
9182777559 MULUGU
9182777135 MAHABUBABAD
9182777557 JANGAON
9182777565

భూసార పరీక్షల ఆధారంగా సాగు చేయాలి

డీఏవో విజయభాస్కర్

రేగొండ, డిసెంబర్ 5 : భూసార పరీక్షల ఫలితాల ఆధారంగా రైతులు ఎరువులు ఉపయోగించి పంటలు సాగు చేస్తే అధిక దిగుబడులు సాధించవచ్చని జిల్లా వ్యవసాయ అధికారి విజయభాస్కర్ అన్నారు. ప్రపంచ మృత్తిక దినోత్సవం సందర్భంగా ఏవో పెద్ది వాసుదేవ రెడ్డి ఆధ్వర్యంలో గురువారం మండలకేంద్రంలోని రైతు వేదికలో ఏర్పాటు చేసిన రైతు అవగాహన కార్యక్రమానికి డీఏవో హాజరై మాట్లాడారు. రైతులు ప్రతి సంవత్సరం భూసార పరీక్షలు చేయించుకొని ఫలితాలను బట్టి పంటలు సాగు చేస్తే మేలు జరుగుతుందన్నారు. భూసారాన్ని పెంచుకోవడం వల్ల నీటి నిల్వ సామర్థ్యం కూడా పెరుగుతుందన్నారు. ఎరువులకు బదులుగా జీవ రసాయన ఎరువులు వాడాలన్నారు. వ్యవసాయ సంచాలకులు ఎన్ రమేశ్, మండల వ్యవసాయ విస్తరణ అధికారులు, రైతులు పాల్గొన్నారు.

ప్రపంచ నేల దినోత్సవం

మల్హర్/వెంకటాపూర్/వాజేడు, డిసెంబర్ 5 : మల్హర్ మండలంలోని కొయ్యూరు రైతు వేదికలో, వెంకటాపూర్ మండలంలోని నర్సాపూర్ క్లస్టర్ పరిధిలో, వాజేడు మండలంలోని ధర్మవరం గ్రామంలో ప్రపంచ నేల దినోత్సవం నిర్వహించారు. ఏవోలు శ్రీజ, శైలజ, ముంజ మహేశ్ మాట్లాడుతూ నేల అనేది మనకు చాలా అవసరమన్నారు. నేల సారవంతంగా ఉంటే పంట దిగుబడి ఎక్కువ వస్తుందన్నారు. వరి కొయ్యలను కాల్చడం వల్ల నేల స్వభావం కోల్పోతుందన్నారు. కార్యక్రమంలో ఏఈవోలు శిరీష, పృథ్వీ, సంధ్య, శ్రీనివాస్, రమణ, రాజశేఖర్, హరీశ్, రైతులు పాల్గొన్నారు.

అంతర్ రాష్ట్ర దొంగల ముఠా అరెస్టు

- **రూ.20,05,800 లు స్వాధీనం**
- **వివరాలు వెల్లడించిన ఎస్పీ కిరణ్‌ఖరే**

ప్రెస్‌మీట్‌లో వివరాలు వెల్లడిస్తున్న ఎస్పీ కిరణ్ ఖరే

భూపాలపల్లి రూరల్, డిసెంబర్ 5 : అంతర్ రాష్ట్ర దొంగల ముఠాను అరెస్టు చేసి సుమారు రూ.20 లక్షల విలువైన బంగారు, వెండి ఆభరణాలను స్వాధీనం చేసుకున్నట్లు ఎస్పీ కిరణ్‌ఖరే తెలిపారు. గురువారం జిల్లా పోలీస్ కార్యాలయంలో ఎస్పీ వివరాలు వెల్లడించారు. రాత్రి సమయంలో దొంగతనాలకు పాల్పడున్న తాటికొండ స్వామిచరణ్ (మున్నా), కురాసేనగా ఈశ్వర్, పనేం రాజేశ్ అనే ముగ్గురు యువకులు అంతర్ రాష్ట్ర దొంగల ముఠాగా ఏర్పడ్డారు. వీరు కొద్ది రోజులుగా బంగారం, వెండి ఆభరణాలు, బైక్‌లు, ఎల్‌ఈడీ టీవీ, సెల్ ఫోన్లు దొంగిలించినట్లు చెప్పారు. వాటి విలువ రూ.20,05,800 ఉంటుందని, వీరంతా మంచిర్యాలకు చెందిన వారని తెలిపారు. కాటారం మండలం శంకరంపల్లి గ్రామంలో అక్టోబర్ 27న రాత్రి దొంగతనం జరుగగా, బాధితుల ఫిర్యాదు మేరకు కాటారం పోలీసులు కేసు నమోదు చేశారన్నారు. డీఎస్పీ రామ్మోహన్‌రెడ్డి, సీఐ నాగార్జునరావు ఆధ్వర్యంలో మూడు టీములుగా ఏర్పడి విచారణ కొనసాగించగా, గంగారం ఎక్స్ రోడ్ వద్ద గల సీసీ పుటేజ్ ఆధారంగా నిందితులను గుర్తించినట్లు చెప్పారు.

నిందితులు మహారాష్ట్రలోని చంద్రాపూర్ దగ్గర రాజురా గ్రామం, గణపురం మండలం చెల్పూర్, కొయ్యూరు, హనుమకొండ జిల్లా సుబేదారి, మంథని లోని గుంజమడుగు, పస్రా, కాటారం పోలీస్‌స్టేషన్ల పరిధిలో దొంగతనాలకు పాల్పడినట్లు చెప్పారు. కాటారం మండలం శంకరంపల్లి లో దొంగతనం చేసిన సొత్తు, చోరీ చేసిన రెండు బైక్‌లపై ముగ్గురు నిందితులు ములుగు జిల్లా పస్రాలో దొంగిలించిన సొత్తు, బైక్‌లు అమ్మడానికి వెళ్తుండగా కాటారం సీఐ నాగార్జునరావు, ఎస్సై అభినవ్ ఆధ్వర్యంలో మద్దులపల్లి చెక్ పోస్టు వద్ద గురువారం ఉదయం పట్టుకున్నట్లు చెప్పారు. నిందితులపై గతంలో పలు కేసులు నమోదైనట్లు తెలిపారు. ఈ కేసులో సమర్థవంతంగా విధులు నిర్వర్తించిన డీఎస్పీ రామ్మోహన్‌రెడ్డి, సీఐ నాగార్జునరావు, సీసీఎస్ ఇన్‌స్పెక్టర్ వెంకటేశ్వర్లు, ఎస్సై అభినవ్, అడవి ముత్తారం ఎస్సై మహేందర్, క్లూస్ టీం ఇన్‌స్పెక్టర్ రాజ్‌కుమార్, సిబ్బంది శ్రీను, లక్ష్మీరాజ్, హరి, హరీశ్, ప్రసాద్, జగన్, లవన్, ఐటీ కోర్ వేణు, హోంగార్డులు తిరుపతి, రాజయ్య, వేణు, రాజయ్య ఎస్పీ అభినందించి నగదు అందించారు.



రహదారి ఆగిపోయిన ప్రదేశాన్ని పరిశీలిస్తున్న అదనపు కలెక్టర్ మహేందర్ జీ

భూ సర్వేచేసి రిపోర్టు ఇవ్వాలి

వాజేడు, డిసెంబర్ 5 : మండలంలోని కొప్పుసూరు నుంచి గుండ్లవాగు ప్రాజెక్టు కాలువ మీదుగా మొరుమూరుకాలనీ వెళ్లే రింగ్‌రోడ్డుకు సంబంధించి రైతుల భూ వివరాలు సర్వేచేసి రిపోర్టు ఇవ్వాలని రెవెన్యూ అదనపు కలెక్టర్ చామకూర మహేందర్‌జీ రెవెన్యూ అధికారులకు సూచించారు. తహసీల్దార్ కార్యాలయాన్ని గురువారం ఆయన తనిఖీ చేసి అధికారులతో మాట్లాడారు. గుండ్లవాగు రోడ్డు కింద భూములు కోల్పోయే రైతుల వివరాలతోపాటు భూమికి సంబంధించిన దస్త్రాలను పరిశీలించారు. ప్రగళ్లపల్లి గ్రామంలోని ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని, చెరుకూరు చెక్‌పోస్టును తనిఖీ చేశారు. కార్యక్రమంలో తహసీల్దార్ వీరభద్రప్రసాద్, నయాబ్ తహసీల్దార్ రాహుల్‌చంద్రవర్మ, గిర్దావర్ కుమారస్వామి, రెవెన్యూ సిబ్బంది తాటి బాలకృష్ణ పాల్గొన్నారు.

ఆరు గ్యారెంటీలను అమలు చేయాలని వినతి

ములుగురూరల్, డిసెంబర్ 5 : కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల హామీలో పేర్కొన్న ఆరు గ్యారెంటీలను అధికారులు ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకువచ్చి అమలు చేసేలా చర్యలు చేపట్టాలని ఎంసీపీఐ(యూ) పార్టీ నాయకులు గురువారం కలెక్టరేట్ ఏవో అల్లం రాజ్‌కుమార్‌కు వినతిపత్రం సమర్పించారు. ముందుగా ప్రభుత్వ దావాఖాన నుండి కలెక్టరేట్ వరకు ర్యాలీ నిర్వహించి ధర్నా చేపట్టారు. విషయం తెలుసుకున్న ఎస్సై-3 లక్ష్మారెడ్డి కలెక్టరేట్ వద్దకు వచ్చి నాయకులను శాంతింపజేసి కలెక్టరేట్‌లోనికి తీసుకెళ్లారు. జిల్లా కార్యదర్శి గుండెబోయిన చంద్రయ్య, నాయకులు రాజన్న, సుధాకర్, రవి, కోరన్న, రాజయ్య, మల్లయ్య, శ్రీనాథ్, ప్రవీణ్, కుమారస్వామి, సమ్మయ్య, రాయమల్లు, సాంబయ్య ఉన్నారు.

ధాన్యం దోపిడీని అరికట్టాలి

ములుగురూరల్, డిసెంబర్ 5 : రైతుల ధాన్యాన్ని రైస్ మిల్లర్లు దోపిడీ చేస్తున్నారని, క్వింటాకు 7 నుంచి 10కిలోల వరకు తరుగు పేరుతో కట్ చేస్తున్నారని, అధికారులు ఈ దోపిడీని అరికట్టాలని తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి ఎండీ గపూర్‌పాషా ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం అంకన్నగూడెం ప్రాంతంలోని ధాన్యం కొనుగోలు కేంద్రాలను సీపీఎం పార్టీ నాయకులతో కలిసి ఆయన సందర్శించారు. మిల్లర్ల దోపిడీని అరికట్టాలని అన్నారు. కార్యక్రమంలో సీపీఎం నాయకులు గుండెబోయిన రవిగౌడ్, దబ్బకట్ల శోభన్, బిక్కినేని కొండల్‌రావు, రైతులు అల్లం రామయ్య, చింత నారాయణ, రఘు, అల్లం మంగయ్య, చుంచ లింగయ్య, సాంబయ్య, ఈక సాయి, అల్లెం అనిరుధ్ ఉన్నారు.



బియ్యం అందిస్తున్న ఉత్సవ కమిటీ సభ్యులు

మృతుడి బంధువులకు బియ్యం అందజేత

ఏటూరునాగారం, డిసెంబర్ 5 : మండల కేంద్రంలోని మూడో వార్డుకు చెందిన మృతుడు మంతెన కాంతయ్య బంధువులకు స్థానిక శ్రీదేవీ శరన్నవ రాత్రి స్టార్ యూత్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో 50కేజీల బియ్యం అందజేశారు. వివరాలు ఇలా ఉన్నాయి.. మంతెన కాంతయ్య, భార్య, తన కూతురితో కలిసి గత ఏడాది కారులో వేములవాడ వెళ్తున్న క్రమంలో ప్రమాదం జరిగింది. ఈ ఘటనలో కాంతయ్య కుటుంబమంతా మృతి చెందింది. వారి బంధువులు శుక్రవారం ప్రథమ వర్ధంతి నిర్వహించనున్నారు. ఈ క్రమంలో తమ వంతు సాయంగా ఉత్సవ కమిటీ తరపున గురువారం బియ్యం అందచేశారు. ఉత్సవ కమిటీ సభ్యులు వెలకుర్తి లక్ష్మణాచారి, చెల్పూరి రామనాథం, ముక్కెర భిక్షపతి, అన్వేష్, ఎల్లయ్య, శిరీష, శ్రీనివాస్, పుష్ప పాల్గొన్నారు.

నిబంధనలు పాటించని వే బ్రిడ్జిలపై చర్యలు

మహదేవపూర్, డిసెంబర్ 5 : నిబంధనలు పాటించని వే బ్రిడ్జిలపై చర్యలు తప్పవని తహసీల్దార్ ప్రహ్లాద్‌రాథోడ్ అన్నారు. మేడిగడ్డ బరాజ్ సమీపంలో అనుమతులు లేకుండా వే బ్రిడ్జిని ఏర్పాటు చేశారని గ్రామానికి చెందిన పలువురు అధికారులకు సమాచారం ఇచ్చారు. తహసీల్దార్ ఆదేశాల మేరకు గురువారం రెవెన్యూ అధికారులు వే బ్రిడ్జిపై విచారణ చేపట్టారు. అనుమతులు లేవని తేలడంతో నిర్వాహకులకు నోటీసులు జారీ చేసినట్లు తహసీల్దార్ వెల్లడించారు. నిబంధనలకు లోబడి వే బ్రిడ్జిలను ఏర్పాటు చేయాలని, ఉల్లంగిస్తే చర్యలు తీసుకుంటామన్నారు.

బాల్య వివాహాలు ఓ సామాజిక దురాచారం

వాజేడు, డిసెంబర్ 5 : మండలంలోని పేరూరు ట్రైబల్‌వెల్ఫేర్ రెసిడెన్షియల్ పాఠశాలలో విద్యార్థులకు గురువారం బాల్యవివాహాల వలన కలిగే అనర్థాలపై బాలల పరిరక్షణ విభాగం వాజేడు మండల ఇన్‌చార్జి అధికారి సుమన్ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. బాల్యవివాహాలు సామాజిక దురాచారం అని, దాని నిర్మూలనకు కృషిచేయాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. విద్యార్థులు తమ ఇబ్బందులపై ములుగు చైల్డ్‌హెల్ప్ లైన్ నంబర్1098, 112, 100 టోల్ ఫ్రీ నంబర్లకు ఫోను చేసి ఫిర్యాదు చేయవచ్చన్నారు. కార్యక్రమంలో పేరూరు హాస్టల్ అధికారులు పాల్గొన్నారు.

విద్యార్థులకు గణిత ప్రతిభ పరీక్ష పోటీ

పశ్న పత్రాలను ఆవిష్కరిస్తున్న విద్యా శాఖ అధికారులు

ములుగురూరల్/మంగపేట/వెంకటాపురం(నూగూరు)/వెంకటాపూర్, డిసెంబర్ 5 : తెలంగాణ గణిత ఫోరం (టీఎంఎఫ్) మండల స్థాయి ప్రతిభా పోటీలను గురువారం ములుగు మండలకేంద్రంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్న పాఠశాలలో మండలశాఖ అధ్యక్షుడు సుతారి మురళీధర్ అధ్యక్షతన నిర్వహించారు. జిల్లా ఉమ్మడి పరీక్షల బోర్డు కార్యదర్శి ఇనుగాల సూర్యనారాయణ హాజరై మాట్లాడారు. మంగపేట జిల్లా పరిషత్ హైస్కూల్‌లో గణిత ప్రతిభా పరీక్ష నిర్వహించగా ఎంఈవో పోదెం మేనక ప్రశ్నపత్రాన్ని ఆవిష్కరించి మాట్లాడారు. వెంకటాపురం(నూగూరు) మండలకేంద్రంలో మండల స్థాయి గణిత టాలెంట్ టెస్ట్‌ను జడ్పీఎస్ఎస్ పాఠశాలలో నిర్వహించారు. ఎంఈవో జీవీవీ సత్యనారాయణ, ఉపాధ్యాయులు ప్రశ్నపత్రాలను ఆవిష్కరించారు. వెంకటాపూర్ మండల కేంద్రంలోని ఉన్నత పాఠశాలలో తెలంగాణ గణిత ఫోరం(టీఎంఎఫ్) మండలశాఖ ఆధ్వర్యంలో గణిత ప్రతిభా పరీక్షలు నిర్వహించారు. కాంప్లెక్స్ హెచ్ఎం శ్రీమతి రాధిక, తెలంగాణ గణిత ఫోరమ్ జిల్లా అధ్యక్షుడు ఏళ్ల మధుసూదన్ హాజరై ప్రశ్నపత్రాన్ని ఆవిష్కరించారు. పరీక్షలో ప్రతిభ చూపిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ నెల 7న నిర్వహించే జిల్లా స్థాయి పోటీల్లో పాల్గొననున్నట్లు తెలిపారు.

రంగోత్సవ్‌లో విద్యార్థుల ప్రతిభ

విద్యార్థులతో ఉపాధ్యాయులు

ములుగురూరల్, డిసెంబర్ 5 : ములుగు మండలంలోని రాయినిగూడెం ఆశ్రమ పాఠశాలకు చెందిన 18మంది విద్యార్థులు ముంబాయిలో నిర్వహించిన రంగోత్సవ్ పోటీల్లో ప్రతిభ కనబర్చారు. ఎనిమిది మందికి గోల్డ్ మెడల్స్, ఐదుగురికి సిల్వర్, మరో ఐదుగురికి బ్రాన్ మెడల్స్ సాధించారు. ఈ మేరకు గురువారం పాఠశాల హెడ్‌మాస్టర్ బీ ఈరులాల్ ఉపాధ్యాయుల చేతుల మీదుగా బహుమతులను, ప్రశంసా పత్రాలను విద్యార్థులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గోల్డ్ మెడల్స్ మహేశ్, సంజయ్, కుమార్, సన్నీ, అభినయ్, బుతిక్, అభినంద్, యశ్వంత్, అఖిల్, సిల్వర్ మెడల్స్ రిసి, సాత్విక్, జశ్వంత్, సిద్ధు, ప్రణయ్, బ్రాన్స్ మెడల్స్ సిద్ధార్థ, చందు, వర్షిద్, రాజేశ్, సైతేజ ఉన్నారని తెలిపారు. అనంతరం విద్యార్థులను, ఆర్ట్ టీచర్ కొత్త రవీందర్‌ను ఉపాధ్యాయులు సంపత్, శ్రావణ్ కుమార్, రవీందర్, సాంబయ్య, గోపీసింగ్, రాందాస్, రాజు, నారాయణ, అల్లెం నారాయణ, కాసన్‌సింగ్, వెంకటేశ్వర్లు, పరమ్‌సింగ్, కృష్ణమూర్తిలు అభినందించారు.

దుర్వాసన నుంచి విముక్తి చేయండి

టేకుమట్ల, డిసెంబర్ 5 : కోళ్ల ఫారం నుంచి వచ్చే దుర్వాసన నుంచి తమకు విముక్తి కల్పించి ఆరోగ్యాలను కాపాడాలంటూ మండలంలోని బూర్నపల్లి మాజీ సర్పంచ్ కొండ సర్వేశం, గ్రామస్తులు గురువారం ఎంపీడీవో అనితకు వినతిపత్రం ఇచ్చారు. అనంతరం వారు మాట్లాడుతూ గ్రామానికి 200 మీటర్ల దూరంలో కోళ్లఫామ్ నిర్మించారని, దీంతో కోడి ఎరువుతో పాటు, మృతిచెందిన కోళ్లతో దుర్వాసన విపరీతంగా వస్తున్నదన్నారు. దీంతో ఇండ్లలో ఉండలేకపోతున్నామన్నారు. ఫామ్ చుట్టుపక్కల ఉన్న రైతులు వ్యవసాయం చేయలేకపోతున్నారని, కూలీలు సైతం పనులకు రావడంలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఇది ఇలా ఉంటే మరో రెండు ఫామ్‌ల ఏర్పాటుకు అనుమతి ఇవ్వాలని పంచాయతీ కార్యదర్శిపై ఒత్తిడి తీసుకొస్తున్నారని, ప్రస్తుత ఫామ్‌ను సైతం మూయించి తమ ఆరోగ్యాలను కాపాడాలని ఎంపీడీవోను కోరినట్లు చెప్పారు. దీనిపై ఎంపీడీవోను వివరణ కోరగా కొత్తవాటికి అనుమతి ఇవ్వలేదని, దుర్వాసన విషయంలో విచారణ చేపడుతామన్నారు. వినతిపత్రం ఇచ్చిన వారిలో మాజీ వార్డు మెంబర్ కందుల దీపిక కారవి, శ్రీలత, కొండ రజిత, మమత, కొండ శ్రీనాథ్, రాజయ్య, రాకేశ్, తాళ్లపల్లి రమేశ్, శివ, కొమ్మవేన రాజు, సతీశ్ పాల్గొన్నారు.

స్విమ్మింగ్ పోటీలకు ఏర్పాట్లు చేయాలి

సింగరేణి జీఎం రాజేశ్వర్‌రెడ్డి

భూపాలపల్లి రూరల్, డిసెంబర్ 5 : సింగరేణి వింటర్ ఇంటర్ డిస్ట్రిక్ట్ స్విమ్మింగ్ పోటీలకు ఏర్పాట్లు చేయాలని భూపాలపల్లి ఏరియా జీఎం ఏనుగు రాజేశ్వర్‌రెడ్డి అన్నారు. భూపాలపల్లిలో 7, 8 తేదీల్లో నిర్వహించనున్న స్విమ్మింగ్ పోటీల కొరకు ముస్తాబవుతున్న సింగరేణి స్విమింగ్ పూల్‌ను ఆయన సందర్శించి ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా జీఎం మాట్లాడుతూ ఈ స్విమ్మింగ్ ఛాంపియన్ షిప్‌లో సుమారు 400 నుంచి 500 మంది స్విమ్మింగ్ అథ్లెట్లు, వారి సహాయక సిబ్బంది, కోచ్‌లు పాల్గొంటున్నట్లు చెప్పారు. ఆయన వెంట ఎస్‌వోటు జీఎం ఎస్ కవీంద్ర, డీజీఎం రవికుమార్, సివిల్ ఈఈ బాలరాజు, డిస్ట్రిక్ట్ స్విమ్మింగ్ అసోసియేషన్ ప్రెసిడెంట్ పైడిపల్లి రమేశ్, సిబ్బంది ఉన్నారు.

మహిళలు స్వయం ఉపాధితో ఆర్థికంగా ఎదగాలి

డీఆర్డీవో పీడీ నరేశ్

గణపురం, డిసెంబర్ 5 : మహిళలు స్వయం ఉపాధితో ఆర్థికంగా ఎదగాలని డీఆర్డీవో పీడీ నరేశ్ అన్నారు. గురువారం మండలంలోని చెల్పూరులో జాన్సీలక్ష్మివీవోఅశ్విని సంఘం సభ్యురాలు బ్యాంక్ నిధులతో ఏర్పాటు చేసిన మహిళాశక్తి క్యాంటీన్‌ను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మహిళలు స్వయం ఉపాధితో ఆర్థికంగా ఎదిగేందేకు మహిళా సంఘ సభ్యులకు రుణాలు అందిస్తున్నామన్నారు. రుణాలు తీసుకున్న మహిళలు వ్యాపారంలో ఆర్థికంగా ఎదగాలని కోరారు. కార్యక్రమంలో అడిషనల్ పీడీ గోవిందరావు జాదవ్, డీపీఎం రవికుమార్, ఎంఎస్ అధ్యక్షురాలు విజయ, ఏపీఎం ఇమామ్, సీసీ శకుంతల తదితరులు పాల్గొన్నారు.

రెండో రోజూ నిరాహార దీక్షలు

కృష్ణకాలనీ, డిసెంబర్ 5 : ధర్మ సమాజ్ పార్టీ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో చేపట్టిన రిలే నిరాహార దీక్షలు గురువారం రెండో రోజు కొనసాగాయి. భీమనాధుని సత్యనారాయణ, సీపీఐ ఎంఎల్ లిబరేషన్ పార్టీ పట్టణ అధ్యక్షుడు చంద్రగిరి శంకర్ మహనీయుల చిత్రపటాలకు పూలమాల వేసి దీక్షను ప్రారంభించారు. ఈ సందర్భంగా డీఎస్పీ జిల్లా అధ్యక్షుడు కొత్తూరి రవీందర్ మాట్లాడుతూ నాణ్యమైన ఉచిత విద్య, ప్రతి గ్రామంలో అత్యాధునిక స్కూల్, కాలేజీ, ప్రజలందరికీ ఉచిత నాణ్యమైన వైద్యం అందించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో డీఎస్పీ జిల్లా ప్రధాన కార్యదర్శి కండె రవి, నాయకులు చిట్యాల శ్రీనివాస్, శీలపాక నాగరాజ్, పుల్ల అశోక్, దూడపాక రాజు, పంగ మహేశ్, దూడపాక శ్రీకృష్ణ, పుల్ల తిరుపతయ్య పాల్గొన్నారు.

ఏం సాధించారని విజయోత్సవాలు

- **ప్రజలకు ఆకలి చావులు.. గోసలే మిగిలాయి**
- **బీజేపీ జిల్లా అధ్యక్షుడు నిషిధర్‌రెడ్డి**

ధర్నాకు మద్దతు తెలుపుతున్న బీజేపీ నాయకులు

కృష్ణకాలనీ/ గణపురం, డిసెంబర్ 5 : కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన ఏడాది కాలంలో పేదల ఆకలి చావులు, గోసలే ఉన్నాయని, దీని కోసమే విజయోత్సవాలు చేస్తున్నారా? ఏం సాధించారో ప్రజలకు చెప్పాలని బీజేపీ జిల్లా అధ్యక్షుడు ఏడునూతల నిశిధర్‌రెడ్డి ప్రశ్నించారు. ఆరు గ్యారెంటీల పేరుతో అధికారంలోకి వచ్చి ఏ ఒక్కటీ నెరవేర్చకుండా ప్రజలను మోసం చేయడాన్ని నిరసిస్తూ గురువారం ఆ పార్టీ అర్బన్ అధ్యక్షుడు సామల మధుసూదన్‌రెడ్డి ఆధ్వర్యంలో గణపురం మండల కేంద్రం నుంచి భూపాలపల్లి వరకు బైక్‌ర్యాలీ తీశారు. అనంతరం భాస్కర్ గడ్డలోని డబుల్ బెడ్ రూమ్‌ల వద్ద ధర్నా చేస్తున్న లబ్ధిదారులకు మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా నిషిధర్‌రెడ్డి మాట్లాడుతూ బీఆర్ఎస్ ప్రభుత్వం 416 డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు నిర్మించి, కలెక్టర్ ఆధ్వర్యంలో 392 మందిని ఎంపిక చేసిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాది గడుస్తున్నా వారికి పట్టాలు ఇవ్వకపోవడం సిగ్గుచేటన్నారు. లబ్ధిదారులు ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు చుట్టూ తిరుగుతున్నా పట్టించుక